





# సీర్ షార్ట్స్

*మీ చిన్నారి కూడా అలాంటి స్టైలిష్ షార్ట్స్ ని కుట్టాలని చూస్తుంటే కనుక, ఈ ట్యుటోరియల్ మీకోసమే.*

కావాల్సిన మెటీరియల్

45 అంగుళాల వెడల్పుగల 1 మీటర్ మెత్తని కాటన్ ప్రింటెడ్ ఫ్యాబ్రిక్
సీర్ షార్ట్స్ టెంప్లేట్, దీన్ని మీరు మా వెబ్ సైట్ www.ushasew.com నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.
స్కేల్
ఒక అంగుళం వెడల్పు ఉన్న ఎలాస్టిక్
ఫ్యాన్సీ గుండీలు
మ్యాచింగ్ దారం
నీళ్లతో తుడిచేయగల మార్కర్
కత్తెర
ఇంకా పిన్నులు


ఈ ట్యుటోరియల్  మీరు షార్ట్స్ టెంప్లేట్ ని పెట్టి ముక్కలు ఎలా కట్ చేయాలో, క్రోచ్ ఏరియాని కుట్టటం ఎలాగో, ఇన్నర్ ఇంకా సైడ్ సీమ్స్ కుట్లు, వెయిస్ట్ బ్యాండ్ ని సిద్ధం చేయటం, ఎలాస్టిక్ ని ఇన్సర్ట్ చేయటం ఇంకా బాటమ్ హెమ్ ని పూర్తి చేయటం ఎలాగో నేర్చుకుంటారు.

## స్టెప్ 1 టెంప్లేట్ మార్కింగ్ ఇంకా కట్టింగ్

మీకు నచ్చిన ఏదైనా బ్రైట్ ఫ్యాబ్రిక్ తీసుకోండి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఫ్యాబ్రిక్ పొడవు ప్రకారం మడుచుకోండి, అప్పుడే ఫ్యాబ్రిక్ ప్రింట్ లేని సైడ్ మీవైపు ఉంటుంద. ఇప్పుడు www.ushasew.com నుండి డౌన్ లోడ్ చేసుకుని ఉంచుకున్న షార్ట్స్ టెంప్లేట్స్ ని ఫ్యాబ్రిక్ మీద పెట్టాలి. మనం బ్యాక్ టెంప్లేట్ తో మొదలుపెడదాం. ఫ్యాబ్రిక్ మీద పెట్టాక కదలకుండా బీడెడ్ పిన్నులు పెట్టాలి. ఆ తర్వాత ఫ్రంట్ టెంప్లేట్ ని పెట్టాలి, అదే విధంగా దీనికీ పిన్నులు పెట్టాలి. అది అయ్యాక, మార్కింగ్ పెన్ తీసుకుని ఫ్యాబ్రిక్ మీద ఈ రెండు టెంప్లేట్స్ ని ట్రేస్ చేసుకోవాలి. జాగ్రత్త,  ముక్కలు రెండిటినీ కట్ చేసుకుని వాటిని పక్కపక్కనే పరుచుకోవాలి. నాలుగు విడి ముక్కలు ఈ విధంగా ఉంటాయి.

## స్టెప్ 2: క్రోచ్ ఏరియా కుట్టటం





ముక్కలని కలిపి కుట్టటానికి ఇప్పుడు క్రోచ్ ఏరియాని కుడదాం.

ఫ్యాబ్రిక్ ని మీ ఉషా జనోమ్ వండర్ స్టిచ్ కుట్టుమిషన్ దగ్గరకు తీసుకువెళ్లండి. ఫ్యాబ్రిక్ అంచుని ప్రెసర్ ఫ్లూట్ తో అలైన్ చేసుకోండి. స్టిచ్ సెలక్టర్ డయల్ ని A కి, స్టిచ్ లెంగ్త్ ని 2.5 కి సెట్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టాలి. మొదట్లో కొన్ని కుట్లు వేసిన తర్వాత, కుట్లు కదలకుండా గట్టిగా ఉండటానికి రివర్స్ కుట్లు వేసుకోవాలి. అలాగే చివరి వరకూ కుట్లు వేయాలి. దారం కట్ చేసుకుని, ఇదే విధంగా క్రోచ్ భాగం వెనుక ముక్కని కూడా కుట్టుకోవాలి. మొదట్లోను, చివర్లోనూ రివర్స్ కుట్లు వేయడం మాత్రం మర్చిపోకండి.

## స్టెప్ 3: రెండు భాగాలను కలపడానికి సైడ్స్, ఇన్నర్ సీమ్స్ ని కుట్టటం













మీరు కుట్టిన ముక్కలు ఇలా ఉండాలి. ఇప్పుడు ఫ్రంట్ ముక్కని బ్యాక్ ముక్క మీద పెట్టాలి, రైట్ సైడ్, రైట్ సైడ్ వైపు ఉండాలి, ఇక సైడ్, ఇన్నర్ సీమ్స్ ని కుట్టుకోవాలి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఇన్నర్ సీమ్స్ కి పిన్నులు పెట్టుకోవాలి. అది అయ్యాక, ఇన్నర్ సీమ్స్ ని కుట్టటం మొదలుపెట్టుకుని, కుడుతున్నప్పుడే పిన్స్ తీసేసుకోవాలి. కుట్టటం అయ్యాక, దారం కట్ చేసుకుని సైడ్ సీమ్ కి వెళ్లండి. చివరి వరకు అలాగే కుట్టండి. ఇంకోవైపుకి వెళ్ళిన తర్వాత అది కుట్టండి.

లిస్ట్ లో తర్వాతది, అంచులు ఎగుడుదిగుడుగా రాకుండా ఉండటానికి జిగ్ జాగ్ కుట్లు వేయాలి, అప్పుడే సిమ్స్ నీట్ గా ఉంటాయి. ప్యాటర్న్ సెలక్టర్ డయల్ ని C కి, స్టిచ్ లెంగ్త్ ని 1.5 కి సెట్ చేసుకుని, సైడ్ సీమ్స్ పక్కన, ఇన్నర్ సీమ్స్ పక్కన కుట్టాలి. ఇది చూడ్డానికి పదే పదే చేస్తున్నట్టుగా ఉండొచ్చు కానీ ఇది చాలా కష్టమైన స్టెప్.

## స్టెప్ 4: వెయిస్ట్ లైన్ ని సిద్ధం చేయటం ఇంకా బాటమ్ హెమ్ ని పూర్తి చేయటం.










షార్ట్స్ ని లోపలి వైపుని బయటికి తిప్పండి, నడుం పట్టీని పావు అంగుళం మడిచి దానిపైన ఐరన్ చేయండి. ఆ తర్వాత మళ్ళీ ఒకటింపావు అంగుళం మడిచి మళ్ళీ దానిపైన ఐరన్ చేయండి. దీంతో మడత కదలకుండా ఉంటుంది, కుట్టటానికీ సులభంగా ఉంటుంది. మొత్తం నడుంపట్టీకి ఇలాగే చేయండి. ఇదే పద్ధతిని లెగ్ హెమ్ దగ్గర కూడా రిపీట్ చేయాలి. పావు అంగుళం లోపలికి మడిచి దానిపైన ఐరన్ చేయాలి. మళ్ళీ ఒకటింపావు అంగుళం మడిచి మళ్ళీ ఐరన్ చేయాలి. రెండు కాళ్ళకి ఇదే విధంగా చేయాలి

దీని తర్వాత, ఫ్యాబ్రిక్ ని మెషిన్ దగ్గరకు తీసుకువెళ్ళి పొడవు కుట్లు కోసం ప్యాటర్న్ సెలక్టర్ డయల్ ని A కి , స్టిచ్ లెంగ్త్ కోసం 2.5 కి రీసెట్ చేసుకోవాలి.

నడుంపట్టీ తో మొదలుపెట్టి మడతల మీద కుట్టాలి. సైడ్ సీమ్ కి రెండువైపులా రెండు అంగుళాల గ్యాప్ ఉంచుకోవాలి.

ఇప్పుడు లెగ్ హెమ్స్ విషయానికొద్దాం, మడత మీద కుట్టాలి. శబాష్ మీరు చూస్తున్నట్టుగానే మనం దాదాపు షార్ట్స్ కుట్టటం పూర్తి చేసాం.





## స్టెప్ 5 ఎలాస్టిక్ ఎటాచ్ చేయటం నడుంపట్టీని పూర్తి చేయటం

ఇప్పుడు ఎలాస్టిక్ బాండ్ ని తీసుకుని, నాలుగేళ్ల నుండి 9 ఏళ్ల వయస్సు వాళ్లకైతే 10 అంగుళాలు, 10 ఏళ్ల నుండి 14 ఏళ్ల వయస్సు వాళ్ళకైతే 12 అంగుళాలు చొప్పున కొలిచి కట్ చేసుకోవాలి. ఒక సేఫ్టీ పిన్ తీసుకుని ఎలాస్టిక్ అంచుకి తగిలించుకోవాలి, ఎలాస్టిక్ ని అవతలివైపుకి తీసుకువెళ్ళేటప్పుడు కదలకుండా ఉంచడానికి ఇది సాయపడుతుంది.







ఎలాస్టిక్ ని వెనుకవైపు ఇన్సర్ట్ చేయాలి, ఇది మన వెనుక వైపు. రెండు అంగుళాల గ్యాప్ లో ఎలాస్టిక్ ని ఇన్సర్ట్ చేసి, నడుంపట్టీ గుండా లోనికి పోనివ్వాలి, అలా పోనిస్తున్నప్పుడు పిన్ పెట్టని సైడ్ కొన ఇక్కడ చూపిస్తున్నట్టుగా సైడ్ సీమ్ మీద ఉండేలా చూసుకోవాలి. ఇది కదలకుండా దీని మీద కుట్టుపేయాలి. మొదట్లోనూ అలాగే చివర్లోనూ రివర్స్ కుట్టు వేయటం మాత్రం మర్చిపోకండి. దారం కట్ చేసుకుని, నడుంపట్టీలోపే ఉండేలా ఎలాస్టిక్ ని సరిచేసుకోవాలి, దాన్ని ఇంకో రెండు అంగుళాల గ్యాప్ గుండా బయటికి లాగాలి. ఇప్పుడు సేఫ్టీ పిన్ తీసేసి, మళ్ళీ నడుంపట్టిలోపే ఎలాస్టిక్ ని ఇన్సర్ట్ చేసి, సైడ్ సీమ్ మీదకి ఎలాస్టిక్ చివరి కొస వచ్చేలా దాన్ని సరిచేసుకోవాలి. ఇప్పుడు ఇంతకుముందులాగే దానిపైన కుట్టుపేయాలి. అది అయ్యాక, రెండు అంగుళాల ఖాళీని దానిపైన కుట్టు వేసి మూసివేయాలి. ఇదే ప్రక్రియని ఇంకోవైపు కూడా రిపీట్ చేయాలి.



## స్టెప్ 6 బటన్స్ ఎటాచ్ చేయటం



ఫైనల్ స్టెప్ కోసం, మీకు నచ్చినట్టుగా షార్ట్స్ ని అలంకరించండి, మేము మ్యాచింగ్ బటన్ ని ఉపయోగించాం. www.ushasew.com ని సందర్శించి బటన్స్ ని ఎలా ఎటాచ్ చేయాలో వివరాలను తెలుసుకోండి, అలాగే ఇతర అలంకరణ టిప్స్ ని కూడా తెలుసుకోండి.



ఇది ఉబర్ క్యూట్ గా స్టైలిష్ గా ఉందికదా? మీ స్నేహితులు ఇంకా ఇతర తల్లిదండ్రులు ఖచ్చితంగా మీ చిన్నారి స్టైల్ కి ఇంప్రెస్ అవుతారు. మీ అభిప్రాయం ఏమిటో కింద కామెంట్ సెక్షన్లో మాకు తెలియజేయండి